
తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 112
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
బుధవారం, 08-11-2023




## జయభేరి అక్షర తూటా



మొట్టమొదటిసారి యువత గురించి ఆలోచించాడు
మన కేసీఆర్ సార్...

యువత సక్కగుంటే భవిష్యత్తు బాగుంటది మీరే ఆలోచించి
ఓటెయ్యాలి అని చెప్పిండు..

ఈ ముచ్చట బాగానే ఉంది కానీ 9 ఏండ్ల ఒక్కసారి అన్న
యువత గురించి ఆలోచించిండా సారు
అని యువత అడుగుతుంది సారు...

ఉపాధి లేదు.. నిరుద్యోగ భృతి లేదు.. యువత గురించి
నువ్వు చేసింది ఏమీ లేదని తెగ మండిపడుతున్నరు..

మరి వాళ్లకి ఏం జెప్పుదాం..
అని అడుగుతున్నరు బీ ఆర్ఎస్ నాయకులు..

గదేం లే.. సార్ ఏం చెప్తే గదే
తానా అంటే తందానా..

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889



## వీర తిలకం దిద్దీ విజయోస్తంటున్న మహిళా ఓటర్లు

జయభేరి, ఉప్పల్ :

మల్లాపూర్ డివిజన్, ఓల్డ్ విలేజ్ నుండి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మొదలైన ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన లభించింది. తమ అభిమాన నాయకుడు తమ డివిజన్ కి రావడంతో దారి పొడవునా గులాబీ పూలు జల్లుతూ, పుల దండలు వేస్తూ, శాలువాలతో సత్కరిస్తూ, వీర తిలకం దిద్ది విజయోస్తంటూ, మంగళ హారతులతో మహిళా ఓటర్లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి అందరినీ ఆత్మీయంగా కలుస్తూ, ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ, వాటికి పరిష్కారానికి హామీలిస్తూ, కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని, మేనిఫెస్టోను, 400లకే ఇస్తానన్న గ్యాస్ ను, 15లక్షల ఇన్సూరెన్స్ ను గురించి స్పష్టంగా వివరిస్తూ, ఓటర్ల సంపూర్ణ మద్దతు కూడగట్టుకుంటూ, జై కేసీఆర్, జై బిఎల్ఆర్ నినాదాల మధ్య వినూత్నంగా ప్రచారం చేస్తూ, జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్, ముఖ్య నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణలో బీసీ రాజ్యం వస్తోంది



## పేదలకు ఐదేళ్లపాటు ఉచిత బియ్యం - ప్రధాని మోడీ

జయభేరి, హైదరాబాద్

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీ ఆత్మ గౌరవ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమ్మక్కసారలమ్మ, యాదాద్రి లక్ష్మీనరసింహా స్వామివారిని స్మరించుకున్నారు. నా కుటుంబసభ్యులారా అంటూ తెలుగులో ప్రసంగించిన మోదీ.. 'మీ ఆశీర్వాదంతోనే ప్రధాని అయ్యాను.. మీ ఆశీర్వాదంతోనే త్వరలో బీజేపీ బీసీ వ్యక్తి సీఎం అవుతారు' అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సభకు వచ్చిన బీజేపీ లీడర్లు, కార్యకర్తలను చూస్తుంటే కుటుంబ సభ్యుల మధ్యన ఉన్నట్లు అనిపిస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు భారతీయ జనతా పార్టీపైనే విశ్వాసంతో ఉన్నారన్న ఆయన.. అన్ని వర్గాల ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. నా కుటుంబ సభ్యులారా..నా బీసీ ఆత్మ గౌరవ సోదరులారా అని తెలుగులో ప్రధాని మోడీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రజల నమ్మకం బీజేపీ నే. అభివృద్ధి, బీసీ విరోది ప్రభుత్వాన్ని పడగొట్టల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించారు.. కానీ తెలంగాణా వచ్చాక ప్ర ప్రభుత్వం బీసీ ప్రజలను మోసం చేసింది. బీఆర్ఎస్ కి బీ టీమ్ కాంగ్రెస్. ఎన్డీయే బీజేపీ ఇది.. అబ్దుల్ కలాంని రాష్ట్రపతి ని చేసింది.. బాలయోగి ని స్పీకర్ని చేసింది..రామ్ నాథ్ కోవిద్ ని రాష్ట్రపతిని చేసింది బీజేపీ నే. మొదటిసారి బీసీ ముఖ్యమంత్రి ని బీజేపీ ప్రకటించింది. తెలంగాణాలో కుడా బీసీ రాజ్యం వస్తుందని అన్నారు. తెలంగాణ అభివృద్ధి విరోధి, బీసీ విరోధి, ఎస్సీ, ఎస్టీ విరోధిని ఇంటికి పంపాల్సిన అవసరం ఉంది. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఆ మూడింటి విషయంలో బీఆర్ఎస్ మోసం చేసింది. ప్రత్యేక రాష్ట్రం కోసం ఎందరో అమరులయ్యారు. స్వరాష్ట్రంలో బీసీలను మోసం చేశారు. బీసీల ఆకాంక్షలను కేసీఆర్ సర్కార్ ఏనాడూ పట్టించుకోలేదు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ కాంగ్రెస్ సీ టీమ్ అని.. కాంగ్రెస్ బీఆర్ఎస్ సీ టీమ్ అని ఆరోపించారు. రెండు పార్టీల డీఎన్ఏ ఒక్కటేనని చెప్పారు. అవినీతి, కుటుంబ పాలన, బుజ్జగింపు రాజకీయాలు బీఆర్ఎస్, కాంగ్రెస్ లక్షణాలని ఆక్షేపించారు. బీఆర్ఎస్ నేతల్లో అహంకారం కనిపిస్తోందని ప్రధాని మండిపడ్డారు. అవినీతి సర్కారును ఇంటికి పంపడం తథ్యమన్నారు. ఢంకా భజాయించి చెబుతున్నా.. బీఆర్ఎస్ ఓటమి ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకే నాణేనికి ఉన్న రెండు ముఖాలన్నారు. తెలంగాణ యువతను కేసీఆర్ సర్కారు మోసం చేసిందన్న మోదీ.. టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ.. యువత జీవితాలను దుర్భరం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను మోసం చేసిన బీఆర్ఎస్ను ఇంటికి పంపాలా.. వద్దా? అని ప్రజలను ఉద్దేశించి ప్రశ్నించగా.. ముక్తకంఠంతో పంపించాలంటూ నినదించారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ప్రధాని హెచ్చరించారు. అధికారంలోకి వస్తే పేదలకు ఐదేళ్ల పాటు ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తామని.. ఇది మోదీ ఇస్తున్న గ్యారెంటీ అని సుస్పష్టం చేశారు.



## 24 గంటలపాటే నాణ్యమైన కరెంట్ ఇస్తాం - రేవంత్ రెడ్డి

జయభేరి, ఆలంపూర్ :

రైతులు, మహిళలు, నిరుద్యోగులు అన్ని వర్గాల్లో ఒక కొత్త ఉత్సాహం కనిపించింది. బీఆరెస్ ను బొంద పెట్టాలనే కసి ఇక్కడి ప్రజల కళ్లల్లో కనిపిస్తోందని టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి సంపత్ హయాంలో జరిగిందే. తుమ్మిళ్లను కట్టే వరకు కొట్లాడింది సంపత్. జోగులాంబ ఆలయ అభివృద్ధికి 100 కోట్లు ఇస్తానన్న కేసీఆర్ ఆ హామీని తుంగలో తొక్కారు.. పగవాడు ఉన్నా ఆ గుడి పరిస్థితి ఇలా ఉండేది కాదు. కేసీఆర్ కు చీము నెత్తురు ఉంటే.. 3గంటల కరెంటు ఇస్తామన్నామని కాంగ్రెస్ ఎక్కడ చెప్పిందో నిరూపించు. ఉచిత విద్యుత్ పేటెంట్ కాంగ్రెస్ ది. 24 గంటల కరెంట్ అని కేసీఆర్ చెబుతుండు. నేను సూటిగాసవాల్ విసురుతున్నా.. ఈ నడిగడ్డలో ఏ సబ్ స్టేషన్ కైనా వెళదాం. నిజంగా 24 గంటల కరెంటు వస్తుందని నిరూపిస్తే నేను, సంపత్ నామినేషన్ వేయం. లేకపోతే నడిగడ్డలో మీరు ముక్కు నేలకు రాసేందుకు సిద్ధమా? అని అన్నారు.

దొరగారి దొడ్లో జీతగాడిగా బతకడమేనా వెంకట్ రామిరెడ్డి ఆత్మగౌరవం. ఇదేనా నడిగడ్డ పౌరుషం... ఒకసారి ఆలోచించాలని కోరుతున్నా. మీ బిడ్డగా చెబుతున్నా అధికారంలోకి రాగానే బోయలకు ఎమ్మెల్సీ ఇస్తాం. నల్లమల్ల బిడ్డగా చెబుతున్నా బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే బాధ్యత మాది. ఇది మన పాలమూరు బిడ్డల జీవన్మరణ సమస్య... ఆత్మ గౌరవ సమస్య. కాంగ్రెస్ ను ఓడించేందుకు కేసీఆర్, కేటీఆర్, హరీష్ కుట్ర చేస్తున్నారు. కాంగ్రెస్ ను చంపేందుకు భుజాన గొడ్డలి వేసుకుని తిరుగుతున్నారు. వారి కుట్రలను తిప్పికొట్టి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావాలి. ధరణి లేకపోయినా వైఎస్ హయాంలో రైతులకు ఆర్థిక సాయం అందలేదా? ధరణి స్థానంలో మెరుగైన సాంకేతికతతో కొత్త యాప్ తీసుకోస్తాం... రైతుల భూములు కాపాడుతాం రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తాం. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని అన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో పెరుగుతున్న ఆదరణ

3 లో



## ఆషామాషీగా.. అలవోకగా.. డబ్బులు ఇచ్చారని ఓటు వేయొద్దు..

### మీ ఓటు తలరాత మారుస్తుంది.. ఐదేండ్ల భవిష్యత్తు నిర్ణయిస్తుంది

### చెన్నూరు నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్

2 లో



## బిఆర్ఎస్ కీ వృద్ధాప్యం..!!

2 లో

## పోరాట స్ఫూర్తికి నిదర్శనం 78 ఏళ్ల తీతర్ సింగ్

### 21 వ సారి ఎన్నికల్లో పోటీ చేస్తున్న వైనం



జయభేరి, జైపూర్, నవంబర్ 7

రాజస్థాన్కు చెందిన 78 ఏళ్ల తీతర్ సింగ్ ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి కూడా పోటీ చేస్తున్నారు. గత 50 ఏళ్ల నుంచి అతను ఆ రాష్ట్రంలో జరిగిన వేర్వేరు ఎన్నికల్లో పోటీ చేసినా ఆయన ఒక్కసారి కూడా గెలవలేదు. ఇప్పటి వరకు

మిగతా 2 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఆషామాషీగా.. అలవోకగా.. డబ్బులు ఇచ్చారని ఓటు వేయొద్దు

**మందమర్రి, నవంబర్ 7**

మీ ఓటు తలరాత మారుస్తుంది.. ఐదేండ్ల భవిష్యత్తు కూడా నిర్ణయిస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. కాబట్టి ఆషామాషీగా, అలవోకగా, డబ్బులు ఇచ్చారని ఓటు వేయొద్దు.. ఆలోచించి ఓటు వేయాలని కేసీఆర్ కోరారు. మందమర్రిలో ఏర్పాటు చేసిన చెన్నూరు నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.చెన్నూరు చైతన్యం ఉండే ఏరియా.. ఉద్యమాలు జరిగిన నేల. అందరూ ఆలోచించాలి. అభివృద్ధి చెంది బాగా దూసుకుపోతున్న దేశాలకు, మన దేశానికి చాలా తేడా ఉంది. ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సిన పరిణితి దేశంలో రాలేదు. అలా వస్తే ఇలా ఎన్నికల్లో గడబిడ ఉండదు. ఎన్నికలు రాగానే ఆరోపణలు, డబ్బు సంచులు చూస్తున్నాం. చాలా దేశాలు ఏవైతే పరిణితి సాధించాయో, ప్రజలు విచక్షణతో ఓటేశారో.. ఆ దేశాలు అభివృద్ధి చెందుతున్నాయి అని కేసీఆర్ తెలిపారు.ప్రజాస్వామ్య దేశంలో ఉండే వజ్రాయుధం ఓటు. ఆ ఓటును ఆషామాషీగా, అలవోకగా, డబ్బులు ఇచ్చారని వేయొద్దు. విచక్షణతో ఆలోచించి ఓటేయాలి. మనం బాగా ఆలోచించి, పది మందితో చర్చించి నిజమేందో, అబద్ధమేందో నిర్ణయించాలి. తెలంగాణలో మూడోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. ఎవరో ఒకరుర గెలుస్తరు. కానీ మీ కథ అక్కడికి అయిపోదు. మీ ఓటు ఐదేండ్ల భవిష్యత్తు నిర్ణయిస్తుంది. కాంగ్రెస్ నుంచి ఒకాయన వచ్చిండు. అర్జెంట్గా కండువా మార్చిండు. అట్లనే బీజేపీకి ఒకరు ఉంటారు. అభ్యర్థుల గురించి ఆలోచించాలి. ప్రజలకు కోసం ఎంత పాటుపడుతాడని విచారించాలి. దాని కంటే ముఖ్యమైంది.. అభ్యర్థి వెనుకున్న పార్టీ గురించి ఆలోచించాలి. నడవడిక, ఆలోచనా సరళి, అధికారం ఇస్తే ఏం పనులు చేస్తున్నారనేది విచారించాలి. ఎమ్మెల్యే గెలుపుతో రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తది. ఏ ప్రభుత్వం ఉంటే బాధ్యతతో పని చేస్తది అని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. తమాషా కోసం ఓట్లు వేస్తే మన బతుకు కూడా ఆషామాషీ అయితది అని కేసీఆర్ అన్నారు.ఈ దేశంలో ఒక పార్టీకి ఘనమైన చరిత్ర ఉంది. బీఆర్ఎస్ చరిత్ర మీ కండ్ల ముందు ఉంది. నూరేండ్ల కింద బీఆర్ఎస్ పుట్టలేదు. రాష్ట్రం సాధించేందుకు పుట్టింది. బీఆర్ఎస్కు బాస్ ఢిల్లీలో ఉండరు. మాకు బాసులు తెలంగాణ ప్రజలే. మాకు వేరే బాస్లు ఉండరు. తెలంగాణ ప్రజలే ఏం కోరుతారు, ఆకాంక్షలు ఏంటో బీఆర్ఎస్కు మాత్రమే తెలుసు. ఢిల్లీ బాస్ ఉంటే.. కాంగ్రెస్ టికెట్ల పంచాయితీ చూస్తున్నారు. తోలుబొమ్మ మాదిరి ఉంటుంది. పద్నాలుగు ఏండ్లు పోరాటం చేసి, చావు దగ్గరకు పోయి జైళ్లకు వెళ్లి, అవమానాలకు గురై తెలంతగాణ కోసం కొట్లాడినం. అధికారం ఇస్తే పదేండ్ల నుంచి ఏం చేశామో ఆలోచించండి. గత కాంగ్రెస్ ఏం చేసింది.. బీఆర్ఎస్ ఏం చేసిందో బేరిజు వేసుకోవాలి అని కేసీఆర్ సూచించారు.

## పోరాట స్ఫూర్తికి నిదర్శనం 78 ఏళ్ల తీతర్ సింగ్

దాదాపు 20 ఎన్నికల్లో ఆ వ్యక్తి పోటీ చేసి .. అన్నింటిలోనూ ఓటమి పాలయ్యారు. దళిత వర్గానికి చెందిన తీతర్ సింగ్ మాత్రం తన పోరాట స్ఫూర్తిని వదలడం లేదు. 1970 నుంచి రకరకాల ఎన్నికల్లో పోటీ చేస్తున్న తీతర్.. ఈ నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లోనూ మరోసారి పోటీలో నిలిచాడు.మన్రేగా కూలిగా జీవితాన్ని కొనసాగిస్తున్న తీతర్సింగ్.. కరాన్పూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఈ సారి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. గడిచిన 50 ఏళ్ల నుంచి అతను పంచాయతీ ఎన్నికల నుంచి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వరకు పోటీ చేశారు. ప్రభుత్వం తమకు భూములు ఇవ్వాలని, సదుపాయాలను కల్పించాలని అతను డిమాండ్ చేస్తున్నాడు. ఈ ఎన్నికలు తమ హక్కుల గురించి జరుగుతున్న పోరాటమని పేర్కొన్నాడు. మన్రేగాలో లేబర్గా చేస్తున్న ఆ వృద్ధుడు ... పాపులారిటీ కోసమో .. రికార్డుల కోసమో తాను పోటీ చేయడం లేదన్నాడు. తన హక్కులను సాధించేందుకు ఓటును ఆయుధంగా వాడనున్నట్లు తెలిపాడు. 1970 దశకలో కెనాల్ కమాండ్ ఏరియాలో తనకు భూమి ఇవ్వలేదని, తనలాంటి వాళ్లు చాలా మంది భూముల్ని కోల్పోయారని, అందుకే అప్పటి నుంచి ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తీతర్ సింగ్ తెలిపాడు. భూమిలేని వాళ్లకు, నిరుపేద కార్మికులకు ప్రభుత్వం భూమి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అందుకే అవకాశం దొరికినప్పుడల్లా ఎన్నికల్లో పోటీ చేస్తుంటానని చెప్పాడు. ఎన్ని ఎన్నికల్లో పోటీ చేసినా.. ప్రభుత్వం తనకు మాత్రం గజం భూమి కూడా ఇవ్వలేదన్నారు.లేబర్ పనిచేసే తీతర్ సింగ్కు.. 2008 అసెంబ్లీ ఎన్నికల్లో 938 ఓట్లు పోలయ్యాయి. 2013 ఎన్నికల్లో 427, 2018 ఎన్నికల్లో 653 ఓట్లు పోలయ్యాయి. పోటీ చేసిన ప్రతిసారీ.. తీతర్ తన డిపాజిట్ డబ్బులు కోల్పోయేవాడు. కానీ విజయం ఆయన్ను ఇంకా వరించలేదు.



## భారతీయుడి గుండెల్లో ప్రధాని మోదీ ధైర్యం నింపారు

**హైదరాబాద్ :**

ప్రధాని మోదీ ఎప్పుడూ దేశ ప్రయోజనాల కోసమే పనిచేస్తారు తప్ప.. ఎన్నికల ప్రయోజనాల కోసం కాదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన భాజపా బీసీ ఆత్మగౌరవ సభలో పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి భారతీయుడి గుండెల్లో ప్రధాని మోదీ ధైర్యం నింపారని కొనియాడారు. "తెలంగాణ సాధించినా నీళ్లు, నిధులు, నియామకాలు అందని పరిస్థితి. మోదీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తే ఆర్టికల్ 370, నోట్ల రద్దు చేసేవారు కాదు. రామమందిరం నిర్మించగలిగేవారు కాదు. మోదీ నాయత్వంలో బీసీల తెలంగాణ రావాలి. నాలాంటి కోట్ల మంది కలలకు ప్రతిరూపమే నరేంద్ర మోదీ. నరేంద్ర మోదీ మరోసారి ప్రధానమంత్రి కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. భారతదేశాన్ని ప్రపంచంలోనే నెం.1 దేశంగా తీర్చిదిద్దగలిగే సత్తా ఉన్న నాయకుడు మోదీ" అని పవన్ కల్యాణ్ అన్నారు.

# నిరుద్యోగుల నైరాశ్యం..! బీఆర్ఎస్ కీ వృద్ధాప్యం..!!

**ఇన్ని తప్పులు చేస్తే ఎలా క్షమించాలి. నిరుద్యోగ సమాజం నిద్రపోయింది అనుకుంటున్నారా.. లేదంటే వీళ్లతో ఏం చేతకాదు, వీళ్ళేం చేయలేరు అనుకుంటున్నారా? దేశంలో నిరుద్యోగ రేటులో టాప్ లో ఉన్న రాష్ట్రంలో అధికార బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో నిరుద్యోగుల ప్రస్తావనే లేకపాయే.. కచ్చితంగా బిఆర్ఎస్ నూ ఓడించి తీరుతాం.**







**జయభేరి, హైదరాబాద్ :**

నోటిఫికేషన్ల జాడ కోసం సం.లు వేచి చూసి Dsc లాంటి నోటిఫికేషన్ల కోసం పోరాటాలే చేయాల్సిన దుస్థితి. గ్రూప్ 1 లాంటి నోటిఫికేషన్ నూ పుష్కర కాలం తర్వాత చూడటం. చెప్పుకోవడానికి ఒక పోలీస్ నియామకాలు తప్పా మరేం లేవు అక్కడ. ఇటీవల పోలీస్ నియామకం అయితే తప్పుల తడక, వివాదాలకు కారణమై న్యాయస్థానాల్లో మగ్గుతుంది. గ్రూప్స్ నోటిఫికేషన్లు వచ్చిన పరీక్షలకు నోచుకోలేదు.

**80వేల ఉద్యోగాలంటే చిందులేసి పట్నం వచ్చి కోచింగ్ లు, హాస్టల్, స్టడీ రూం.లకు లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకుంటే ఆ ఇచ్చిన అరకొర నోటిఫికేషన్లు కొన్ని పరీక్షలు జరిగి మరికొన్ని పరీక్షల కోసం ఎదురు చూడగా పిడుగు పడిన విధంగా లీకేజీ ఉదంతం దెబ్బతో అన్ని పరీక్షలు రద్దు. దీంతో మళ్లీ పరిస్థితి మొదటికి వచ్చింది. మళ్ళీ ప్రిపేర్ అయ్యి ఎన్నో ఆశలతో గ్రూప్1 రాస్తే మళ్ళీ రద్దయి.. గ్రూప్2 పరీక్ష వెసులుబాటు ఇవ్వాలని రోడ్డెక్కితే కొంత సమయం ఇచ్చినప్పటికీ ఎన్నికల దృష్ట్యా మళ్ళీ వాయిదా.. 4 లక్షల మంది వేచి చూడగా లేక లేక వచ్చిన Dsc నోటిఫికేషన్ చరిత్రలో అతి తక్కువ ఖాళీలతో కొన్ని జిల్లాలలో అయితే సున్నా ఖాళీలతో విస్తుగొలిపింది.**

రెండవ సారి అధికారంలోకి రాగానే నోటిఫికేషన్లు ఇస్తే పరీక్షలు జరిగి నియామకాలు ఐపోయేవి కదా.. పేపర్ లీకేజీ జరకకుండా చూస్తే పరీక్షలన్నీ సజావుగా జరిగేవి కదా.. Cm కెసిఆర్ చెప్పిన విధంగా 13వేలతో Dsc నోటిఫికేషన్ ఇస్తే వేల జీవితాలు బాగుపడేవి కదా పై పెచ్చు తప్పుల మీద తప్పులు చేస్తున్న tspsc బోర్డునూ ప్రక్షాళన చేయకుండా చోద్యం చూసి.. ఎన్నికల కోసం ప్రఘల్భాలా..? టీఎస్పీఎస్సీ చైర్మన్ ని తొలగించకుండా మీనమేషాలు లెక్క పెడతారా!?

**ఇన్ని తప్పులు చేస్తే ఎలా క్షమించాలి. నిరుద్యోగ సమాజం నిద్రపోయింది అనుకుంటున్నారా.. లేదంటే వీళ్లతో ఏం చేతకాదు, వీళ్ళేం చేయలేరు అనుకుంటున్నారా? దేశంలో నిరుద్యోగ రేటులో టాప్ లో ఉన్న రాష్ట్రంలో అధికార బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో నిరుద్యోగుల ప్రస్తావనే లేకపాయే.. కచ్చితంగా బిఆర్ఎస్ నూ ఓడించి తీరుతాం.**

బిఆర్ఎస్ నూ ఓడించాలని ఆ దిశగా మా ప్రయత్నాలు చేస్తున్నాం, ఒక పార్టీకోసం అని కాకుండా ప్రతి నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థిని ఓడించే సత్తాగల బలమైన అభ్యర్థిని గెలిపించాలని నిర్ణయించాం. మా నిరుద్యోగులు స్వచ్ఛందంగా చేసే ఈ ప్రయత్నాన్ని వీలైతే బలపరచండి మద్దతునివ్వండి. మా జీవితాలు రోడ్ల మీద ఉన్నాయి. దయచేసి గమనించి ఓటు హక్కును సరిగ్గా వినియోగించు కొండి.

**- మిషన్ నిరుద్యోగ సంఘాల యువత**

# కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో పెరుగుతున్న ఆదరణ

**పీర్జాదిగూడలో జోరుగా కొనసాగుతున్న కాంగ్రెస్ ఇంటింటికి ప్రచారం.. తోటకూర వజ్రేష్ యాదవ్ ను బారి మెజార్టీతో గెలిపిస్తాం..**

**- తుంగతుర్తి రవి,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు**

**జయభేరి, మేడిపల్లి :**



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా సాగుతుంది. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2,17,24 డివిజన్లలో డివిజన్ ఇన్చార్జిలు శ్రీలత బద్రు నాయక్, నాదం గౌడ్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటికి ప్రచారం జరిగింది. ఈ ప్రచారంలో ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పాల్గొని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు ఉచిత గ్యారెంటీ హామీలను ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల యువకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని, వివిధ పార్టీల నుంచి నాయకులు యువకులు భారీగా కాంగ్రెస్ పార్టీలో



చేరడం సంతోషకరమని,బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పే మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని,మేడ్చల్ ప్రజల ఆశీర్వాదం వజ్రేష్ యాదవ్ కు మెండుగా ఉందని అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని తుంగతుర్తి రవి అన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో మేడ్చల్ లీగల్ సెల్ అధ్యక్షుడు వంగేటి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వన్నాల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు ఎండి మాజార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పంగరాజు, బర్రె నాగరాజు, ఉప్పరి ఉదయ్, అమీర్ ఖాన్, మణిరాజ్, సాయి, విజయ్ గౌడ్, ప్రవీణ్, సందీప్ రెడ్డి, సాయి, చర్ల రవి వర్మ,కవిడ కుమార్, రంజిత్ రెడ్డి, సురేందర్, జంగాచారి లావణ్య, జ్యోతి, భార్గవి, స్వప్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్.. బిజెపీలు అమలుకాని హామీలు
# నమ్మి గొసపడొద్దంటున్న బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

రామంతపూర్ పాలిటెక్నిక్ కళాశాల, హబ్సిగుడ రవీంద్ర నగర్ కాలనీ, కెప్టెన్ వీరరాజా రెడ్డి పార్క్ లో మంగళవారం మార్నింగ్ వాక్ విత్ బిఎల్ఆర్ ప్రచారంలో భాగంగా మార్నింగ్ వాకర్స్, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్, యోగ, మెడిటేషన్ చేస్తున్న వాళ్లందరినీ బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆత్మీయంగా కలుస్తూ ప్రచారం చెయ్యడం జరిగింది. ఈ ప్రచారంలో బండారి లక్ష్మారెడ్డి కి వినూత్నంగా కర్ర సాము చేస్తూ ఘనంగా స్వాగతం తెలిపారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధిని, అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను, ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను వివరిస్తూ, ఉప్పల్ నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరగాలంటే అది కేవలం బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ తో మాత్రమే సాధ్యం అంటూ, కాంగ్రెస్, బిజెపి పార్టీల అమలుకాని హామీలు నమ్మి గొసపడొద్దంటూ, తెలంగాణ రాక ముందు తెలంగాణ వచ్చిన తర్వాత ఎంత అభివృద్ధి జరింగిందో ఒక్కసారి ఆలోచించి, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపియ్యలని బండారి లక్ష్మారెడ్డి అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో డివిజన్ ప్రసిడెంట్ బి.వి.చారి, సోమిరెడ్డి, పి.రవీందర్ రెడ్డి, పి.నాగేష్, కాలేరు జై నవీన్, ప్రభాకర్, బాబు యాదవ్, బాలరాజు యాదవ్, ముస్తాక్, కైలాష్ పతి, చిన్న తదితరులు పాల్గొన్నారు.






# కేసీఆర్ పాలనలోనే నాయి బ్రాహ్మ ణులకు గుర్తింపు

**జయభేరి, ఉప్పల్ :**

కేసీఆర్ నాయకత్వంలో నాయి బ్రాహ్మణులకు అన్ని విధాలుగా న్యాయం జరిగిందంటూ, కాంగ్రెస్ పార్టీ నాయి బ్రాహ్మణులను ఓటు బ్యాంక్ లాగే చూసిందని, పట్టించుకున్న పాపనా పోలేదని వాపోతూ... కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ బాగుపడుతుందని బలంగా నమ్ముతూ, అన్ని వర్గాలను ఆదుకుంటున్న కేసీఆర్ కారు గుర్తుకే ఓటు వేసి, ఉప్పల్ బియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి ని అత్యధిక భారీ మెజారిటీ తో గెలిపిస్తామంటూ, మల్లాపూర్ డివిజన్, నర్సింహా నగర్ కాలనీలోని పోచమ్మ ఆలయం వద్ద 55 షాపులకు చెందిన నాయి బ్రాహ్మణులు బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే నాయి బ్రాహ్మ ణులకు గుర్తింపు లభించిందన్నారు. నాయి బ్రాహ్మణులు నిర్వహిస్తున్న సెలూన్లకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన వరమని అభివర్ణించారు. ఇది బడుగుల ప్రభుత్వమని, చరిత్రలో ముందెన్నడూ లేని విధంగా బడుగుల అభివృద్ధికి పని చేస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కాపాడుకునే బాధ్యత మనందరి పై ఉందన్నారు. నాయి బ్రాహ్మణులకు మరింత మంచి జరగాలంటే ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపియ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కటార్ల భాస్కర్, అమాలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.







## నూతన కాంగ్రెస్ వర్కింగ్ యూత్ అధ్యక్షుడిగా నవీన్ నియమపకం

**జయభేరి, మూడు చింతలపల్లి :**

మూడు చింతలపల్లి మండలం కాంగ్రెస్ యూత్ నూతన వర్కింగ్ అధ్యక్షుడిగా నవీన్ నియమపకయ్యారు. ఈ సందర్భంగా సోమవారం మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సుశాంత్ గౌడ్ నియమప పత్రాన్ని అందజేశారు. అనంతరం అధ్యక్షుడు నవీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఎల్లా ప్పుడు అందుబాటులో ఉండి పార్టీకి ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుకువర్ధన్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## యదేచ్ఛగా మల్లారెడ్డి డబ్బులు పంపిణీ

**తూముకుంట మున్సిపాలిటీలో ర్యాలీకి వచ్చిన కార్యకర్తలకు డబ్బులు పంచిన టిఆర్ఎస్ నాయకులు**

**జయభేరి, శామీర్ పేట్:**

ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా టిఆర్ఎస్ నాయకులు డబ్బులను పంచుతూ అడ్డంగా దొరికిపోయారు. సోమవారం తూముకుంట మున్సిపాలిటీలో మంత్రి మల్లారెడ్డి ర్యాలీ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలకు మహిళలకు టిఆర్ఎస్ నాయకులు డబ్బులు పంచారు. తూముకుంట లో నిర్వహించిన ర్యాలీ అనంతరం వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన కార్యకర్తలకు మహిళలకు ఒక్కొక్కరికి రూపాయలు 500 చొప్పున బి ఆర్ ఎస్ నాయకులు డబ్బులు పంచుతూ అడ్డంగా బుక్ అయ్యారు. ఎన్నికల నిబంధనలను పక్కనపెట్టి అధికారంలో ఉన్న టిఆర్ఎస్ నాయకులు మాకు అడ్డే లేదు అన్న విధంగా వ్యవహరిస్తూ కార్యకర్తలకు డబ్బులును ఎరగా చూపుతూ ఓటర్లను ఆకర్షించేందుకు అధికార పార్టీ నాయకులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రి మల్లారెడ్డి ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని డబ్బులను కుమ్మరిస్తూ ఓటర్లకు గాలం వేస్తున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలే మమ్మల్ని గెలిపిస్తే అని ప్రచారంలో చెబుతూనే కార్యకర్తలకు డబ్బులు పంచడం ఏమిటని పలువురు విమర్శిస్తున్నారు. ఎన్నికల నిబంధన విరుజంగా డబ్బులు పంపిణీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పలు పార్టీల నాయకులు కొడుతున్నారు.

# మల్లాపూర్ లో కేసీఆర్ కారెక్కిన కాంగ్రెస్ కార్యకర్తలు

**జయభేరి, ఉప్పల్ :**

కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని, కొన్ని సంవత్సరాలుగా ఏంతో కష్టపడి పనిచేస్తున్న తమకు పార్టీలో సముచిత స్తానం లేకపోవడంతో అసంతృప్తి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు, తెలంగాణ వ్యాప్తంగా కేసీఆర్ నాయకత్వంలో పనిచెయ్యడానికి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. ఈ నేపథ్యంలో మల్లాపూర్ డివిజన్, గ్రీన్ హిల్స్ కాలనీలో, మొహిన్ బాయ్ ఆధ్వర్యంలో, బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి 100 మంది మైనారిటీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో బండారి లక్ష్మారెడ్డి వారందరికి గులాబీ జెండాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు, కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడానికి ఇష్టపడుతున్నారన్నారు. తెలంగాణకు బిఆర్ఎస్ తోనే భవిష్యత్ ఉందని బలంగా నమ్మి పార్టీలో చేరుతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వాళ్లందరికీ సందర్భం బట్టి, సముచిత స్తానం ఉంటుందని హామీనిచ్చారు. ఓటర్లకు సంక్షేమ పథకాలను, మేనిఫెస్టోని స్పష్టంగా వివరిస్తూ, బిఆర్ఎస్ సైన్యం భారీగా ప్రచారం చేయ్యాలన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగిరే దిశగా అందరు కలిసి కష్టపడి పనిచేసి భారీ మెజారిటీతో గెలిపియ్యాలని సూచించారు. ఈ చేరికల కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, కటార్ల భాస్కర్, అమాలిశ్రీను, ఎస్.వి. శివకుమార్, మహ్మద్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.



# బూత్ కమిటీ సభ్యులకు శ్రీధర్ రెడ్డి దిశా నిర్దేశం

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గం, రామంతపూర్ లింగారెడ్డి గార్డెన్ లో ఏర్పాటు చేసిన "బూత్ కమిటీ శిక్షణ శిబిరానికి" ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రావుల శ్రీధర్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి బూత్ స్థాయి కార్యకర్తలకు, క్లస్టర్లకు, ఇంటింటికి తిరుగుతూ ఏ విధంగా ప్రచారం చెయ్యాలో అవగాహన కల్పిస్తూ, గడిచిన తొమ్మిదిన్నర యెండ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చేసిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలని, ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయితే రాబోయే ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకునే చర్యల్ని ఓటర్లకు స్పష్టంగా వివరించాలని సభ్యులకు దిశా నిర్దేశం చేస్తూ, భారీ ఎత్తున ప్రచారం చేసి ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి ని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించే బాధ్యత బూత్ కమిటీ సభ్యులదేనని, వారి పాత్ర విశేషమైనదని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో డా.చారి, పసుల ప్రభాకర్ రెడ్డి, సోమిరెడ్డి, లక్ష్మీ నారాయణ, కైలాస్పతి గౌడ్, యాదమ్మ, కాలేరు జై నవీన్, యాదగిరి, సంజయ్ జెన్, యకాంత్, నరేందర్, లక్ష్మీ, శ్యాంసుందర్, చందు యాదవ్, మల్లేష్ కురుమ, మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గడప గడపకు బొట్టు కార్యక్రమం

**శాలిని మహేందర్ రెడ్డి, చైర్ పర్సన్ మర్రి దీపిక నరసింహారెడ్డి, కౌన్సిలర్ తుడుం గణేష్**

**జయభేరి, మేడ్చల్ :**

ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డు లో కౌన్సిలర్ తుడుం గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు బొట్టు కార్యక్రమంలో చామకూర శాలిని మహేందర్ రెడ్డి, చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తుడుము గణేష్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల రాష్ట్రంలో ఎక్కడ తిరిగిన ప్రజలను నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. నవంబర్ 30న జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేస్తూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. మేడ్చల్ నుండి చామకూర మల్లారెడ్డి భారీ మెజార్టీ తో గెలుపబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందంటే సీఎం కేసీఆర్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఏ ఎమ్మెల్యే చేయని అభివృద్ధి మంత్రి మల్లారెడ్డి చేశారన్నారు. మేడ్చల్ నుండి మరోసారి మల్లారెడ్డిని గెలిపించుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. తెలంగాణ కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం, మేడ్చల్ నుండి మరోసారి ఎమ్మెల్యేగా మల్లారెడ్డిల విజయం తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ టౌన్ ప్రెసిడెంట్ శేఖర్ గౌడ్, కోఆప్షన్ నెంబర్ గీత మధుకర్, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.







## బిఎల్ఆర్ కు వినూత్నంగా స్వాగతం పలికిన ఓటర్లు

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గులాబీ జెండాను ఎగరేసే దిశగా అవిశ్రాంతంగా కష్టపడుతూ, ప్రచారంలో జోరు పెంచిన బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ లో కార్పొరేటర్ శ్రీమతి శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి ఇంటింటికి తిరుగుతూ, విస్తృతంగా ప్రచారం చేస్తుండగా, నాచారం ఓటర్లు జై కేసీఆర్, జై బిఎల్ఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, కేసీఆర్, బిఎల్అర్ ఫోటోలతో, సంక్షేమ పథకాల ప్లకార్డ్ లతో వినూత్నంగా స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నాచారం డివిజన్ రామ్ రెడ్డి నగర్ అభివృద్ధి బాధ్యత నాదంటూ, మీ అందరికీ 24 గంటలు అందుబాటులో ఉంటానని, బిఆర్ఎస్ ప్రభుత్వం గెలిచిన తర్వాత అధికారులని నావెంటే తీసుకొచ్చి, ఇక్కడ నిలబెట్టి పని చేపిస్తానని హామీనిచ్చారు. మా బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా మీకు ఏ అవసరం వచ్చినా వెంటనే పరిష్కరిస్తానని, మీరు నాకోసం రానున్న 20 రోజులు పనిచేస్తే, మీకోసం నేను 5సంవత్సారాలు పనిచేస్తానని భరోసా ఇచ్చారు. మీరందరూ ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ, కారు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపియ్యాలని కోరారు.





## బసురేగడిలో బిఆర్ఎస్ ప్రచారం

**జయభేరి, మేడ్చల్ :**


సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మేడ్చల్ బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి మల్లారెడ్డిని గెలిపిస్తాయని గుండ్లపోచంపల్లి 7వ వార్డు కౌన్సిలర్ రాజకుమారి సుధాకర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి మల్లారెడ్డికి మద్దతుగా కౌన్సిలర్ రాజకుమారి బసురేగడి ఎస్సి కాలనిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30 న జరగనున్న ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి మల్లారెడ్డిని గెలిపించాలని కోరారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలే మల్లారెడ్డిని గేలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మల్లారెడ్డికి మద్దతుగా కౌడే మహేష్ ఇంటింటి ప్రచారం

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి గెలుపే లక్ష్యంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ఆధ్వర్యంలో గడప గడపకు బీఆర్ఎస్ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి చామకూర మల్లారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు.ఈ సందర్భంగా కౌడే మహేష్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడు మంత్రి మల్లారెడ్డి అని మంత్రిగా మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి మల్లారెడ్డి అన్ని విధాలా కృషి చేశారన్నారు. సొంత నిధులతో గ్రామాలలో రోడ్లు,డ్రైనేజీ, విద్యుత్,ఆలయాల నిర్మాణాలు వంటి కార్యక్రమాలు చేసిన గొప్ప నాయకుడు మల్లారెడ్డి అని ఆయన చేసిన ప్రజా సేవను గుర్తించి ప్రజలు ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి కి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి పెంజర్ల భాస్కర్ యాదవ్,మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ కౌడే నాగేందర్ కురుమ,23వ వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కౌడే శ్రీశైలం కురుమ,23వ వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉద్దెమర్రి రాజు ముదిరాజ్, కౌడే వెంకటేష్, పెంజర్ల సాయి యాదవ్,రవి,నరేందర్,చింటు,ప్రవీణ్ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# జయభేరి సినిమా



# గుంటూరు కారం.. దమ్ మసాలా దీపావళికి మరింత ఘాటు

సూపర్ స్టార్ మహేష్ బాబు, మాటల మాంత్రికుడు, దిగ్గజ రచయితదర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ 13 ఏళ్ళ విరామం తర్వాత 'గుంటూరు కారం'తో కలిసి వస్తున్నారు. 'అతడు', ఖలేజా, వంటి కల్ట్ క్లాసిక్ చిత్రాలను అందించారు. వీరి కలయికలో మరో చిరస్మరణీయ చిత్రం వస్తుందని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అత్యంత విజయవంతమైన నిర్మాత ఎస్.రాధాకృష్ణ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్ ని మూడోసారి చేతుల కలిపేలా చేసిన ఘనత నిర్మాత రాధాకృష్ణ దే. షూటింగ్ ఎప్పుడు జరుగుతోంది, సినిమా ఎలా రూపొందుతోంది మరియు ఎలాంటి పాటలు కంపోజ్ చేస్తున్నారు, ఇలా సినిమా గురించి ప్రతిదీ తెలుసుకోవాలనుకున్నారు. రూమర్లను అరికట్టడంలో మరియు సరైన సమయంలో సరైన సమాచారం ఇవ్వడంలో మేకర్స్ గొప్పగా పని చేసారు. సూపర్ స్టార్ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన స్పెషల్ టీజర్ తర్వాత, గుంటూరు కారం నుండి మొదటి గీతం విడుదల కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు, 'దమ్ మసాలా' వంటి స్పైసీ ట్రాక్తో దీపావళిని జరుపుకోవాలని మేకర్స్ నిర్ణయించారు. దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా నవంబర్ 7వ తేదీ సాయంత్రం 04:05 గంటలకు 'దమ్ మసాలా' పాట విడుదల చేయబడింది. సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించిన ఈ గీతాన్ని సంజిత్ హెగ్డే, జ్యోతి నూరన్ ఆలపించారు. పాటలోని సాహిత్యం కథానాయకుడి పాత్ర తీరుని తెలుపుతోంది. థమన్ అందించిన ట్యూన్, బీట్ సరికొత్తగా ఉన్నాయి. "నా తలరాతే రంగుల రంగోలి. దిగులైనా చేస్తా దీవాలి. నా నవ్వుల కోటని నేనే ఎందుకు పడగొట్టాలి", "నేనో నిశబ్దం, అనునిత్యం నాతో నాకే యుద్ధం" వంటి పంక్తులతో గీత రచయిత పాత్రలోని లోతును ఆవిష్కరించారు. ఈ పాట రాబోయే పండుగలకు అభిమానుల వేడుకలకు గొప్ప వంటకం అవుతుంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తుండగా, ఏఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైన్ను నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటింగ్ చేస్తున్న ఈ చిత్రానికి రామ్ లక్ష్మణ్ మాస్టర్స్ యాక్షన్ సన్నివేశాలను కంపోజ్ చేస్తున్నారు. మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్లో సూపర్ మాస్ చిత్రంగా రూపొందుతోన్న 'గుంటూరు కారం' 2024, సంక్రాంతికి విడుదలకు సిద్ధమవుతోంది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.



# జపాన్.. క్రేజీ యూనిక్ ఫిల్మ్ ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు

హీరో కార్తి తన 25వ చిత్రం 'జపాన్' తో ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధంగా వున్నారు. జోకర్ ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వం వహించిన ఈ పాన్ ఇండియా హీస్ట్ థ్రిల్లర్ ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మించారు. అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్, ట్రైలర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది. జపాన్ 'దీపావళి' కానుకగా నవంబర్ 10న గ్రాండ్ గా థియేటర్స్ లో విడుదలౌతుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అను ఇమ్మాన్యుయేల్ విలేకరుల సమావేశంలో జపాన్ విశేషాలని పంచుకున్నారు.

**దర్శకుడు రాజు మురుగన్ జపాన్ కథ చెప్పినపుడు మీకు ఎక్సయిటింగా అనిపించిన అంశాలు ఏమిటి ?**

రాజు మురుగన్ చాలా వైవిధ్యమైన దర్శకుడు. తన ప్రతి సినిమా డిఫరెంట్ గా వుంటుంది. కార్తి గారు, డ్రీమ్ వారియర్ పిక్చర్స్, డీవోపీ రవి వర్మన్, జీవి ప్రకాష్ కుమార్ మ్యూజిక్.. ఇలా జపాన్ టీం చాలా పెద్దది. జపాన్ కథ, పాత్ర చాలా యూనిక్. ఇలాంటి కథని గతంలో వినలేదు. ఇలాంటి సినిమాని చూడడానికి ఆడియన్ గా కూడా చాలా ఆసక్తి చూపిస్తాను.

**కార్తి తో నటించడం ఎలా అనిపించింది ?**

కార్తి అద్భుతమైన నటుడు. తను టీం ప్లేయర్. ఏదైనా సన్నివేశం చేసే ముందు చర్చించుకునే వాళ్ళం. ఆఫ్ స్క్రీన్ కార్తి గారు గ్రేట్ హ్యూమన్ బీయింగ్. ఇది కార్తి గారికి 25వ చిత్రం. ఆయనతో పని చేయడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. ఆయన చాలా కేర్ తీసుకుంటారు. చాలా సపోర్ట్ చేస్తారు. కార్తి గారు గ్రేట్ కో స్టార్.

**'జపాన్' లో ప్రేక్షకులని అలరించే యూనిక్ ఎలిమెంట్స్ ఏమిటి ?**

ట్రైలర్ టీజర్ చూస్తూనే జపాన్ ఒక యూనిక్ సినిమా అని అర్థమైపోతుంది. జపాన్ చాలా డిఫరెంట్ మూవీ. కార్తి కాదు ఇలాంటి పాత్రని గతంలో ఎవరూ చేయలేదు. జపాన్ దీపావళికి పర్ఫెక్ట్ ఫిల్మ్. ఇది గొప్ప థియేటర్స్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే చిత్రం. తప్పకుండా అందరూ థియేటర్స్ లోనే చూడాలి. జపాన్ చాలా క్రేజీగా వుంటుంది. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతుంది.

**'జపాన్' లో మీ పాత్ర ఎలా ఉండబోతుంది ?**

'జపాన్' లో నా పాత్ర ఒక సర్ ప్రైజ్ ఎలిమెంట్ గా వుంటుంది. దాని గురించి ఇప్పుడే ఎక్కువగా రివిల్ చేయకూడదు. ఇందులో నటిగా కనిపిస్తాను. నా పాత్ర జపాన్ జీవితంలో కీలకంగా వుంటుంది. కార్తి, నా పాత్రకు మధ్య చాలా ఆసక్తికరమైన ట్రాక్ వుంటుంది. తప్పకుండా అందరినీ అలరిస్తుంది.

**జీవి ప్రకాష్ మ్యూజిక్ గురించి ?**

జపాన్ నేపథ్య సంగీతం అద్భుతంగా వుంటుంది. థియేటర్ లో గ్రేట్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. పాటలు కూడా చాలా యూనిక్ గా వుంటాయి. కథకు తగ్గట్టే మ్యూజిక్ చాలా డిఫరెంట్ గా వుంటుంది.

**ఎస్ఆర్ ప్రభు నిర్మాణంలో పని చేయడం ఎలా అనిపించింది ?**

ఎస్ఆర్ ప్రభు సినిమాపట్ల చాలా ప్యాషన్ వున్న ప్రొడ్యూసర్. జపాన్ కోసం బెస్ట్ టీం ఇచ్చారు. కార్తి, రాజమురన్, రవి వర్మన్, జీవీ.. ఇలా అద్భుతమైన టీంతో పని చేశాం. కేరళ, కాశ్మీర్, చెన్నై.. ఇలా చాలా అద్భుతమైన లొకేషన్స్ లో షూట్ చేశాం. ఎక్కడా రాజీపడకుండా సినిమాని నిర్మించారు. అలాగే చెన్నై, హైదరాబాద్, కేరళ, దుబాయ్ ఇలా అన్ని చోట్ల అద్భుతంగా ప్రమోషన్స్ జరుగుతున్నాయి. నేను పని చేసిన బెస్ట్ ప్రొడ్యూసర్స్ లో ప్రభు ఒకరు.

**ఇందులో సునీల్ తో కాంబినేషన్ సీన్స్ ఉన్నాయా ?**

జపాన్ లో సునీల్ తో సీన్స్ వున్నాయి. సునీల్ నా ఫేవరెట్ యాక్టర్. సునీల్ తో ఇంతకుముందు ఊర్వశివో రాక్షసివో సినిమా కోసం కలిసి పని చేశాను. తను చాలా వైవిధ్యమైన నటుడు. పుష్పలో అద్భుతమైన పాత్ర చేశారు. జపాన్ లో కూడా ఆయన పాత్ర చాలా బావుంటుంది.

**మీరు ఎలాంటి పాత్రలు చేయాలని కోరుకుంటారు ?**

నాకు డ్రీం రోల్స్ అంటూ ఏమీ లేవు. ప్రేక్షకులు ఇష్టపడే పాత్రలు చేయాలని వుంటుంది. అలాంటి మంచి పాత్రలు, కథలు రావాలని కోరుకుంటాను.



# యష్రాజ్ఫిల్మ్స్ టైగర్ 3 సెకండ్ ట్రాక్ ప్రతి కణం కణంలో మేజర్ ప్లాట్ ట్విస్ట్

యష్రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్లో ఎప్పుడూ సీక్రెసీ మేజర్ రోల్ ప్లే చేస్తూ ఉంటుంది. ప్రేక్షకుల్లో అమితాసక్తిని క్రియేట్ చేయడానికి ఎప్పుడూ సీక్రెసీని బిల్డ్ చేస్తుంటారు మేకర్స్. ఇప్పుడు టైగర్ 3లోనూ ఆదిత్య చోప్రా అలాంటిదే ప్లాన్ చేశారు. టైగర్ 3లోని రెండో పాట ప్రతి కణం కణంలో ఉన్న మేజర్ ప్లాట్ పాయింట్ని సినిమాలో చూసి తీరాల్సిందేనని అంటున్నారు ఆదిత్య చోప్రా. ఈ పాటను గురించి డైరక్టర్ మనీష్ శర్మ మాట్లాడుతూ ``టైగర్, జోయా మధ్య ఈ సినిమాలో అత్యద్భుతమైన జర్నీ ఉంటుంది. వారిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు మరింత అన్యోన్యంగా అనిపిస్తాయి. ప్రతి కణం కణం అందుకు చక్కటి ఉదాహరణ. ఈ పాటను చాలా బాగా చిత్రీకరించాం. ఇందులోని దృశ్యాలను, ఇలాంటి మరికొన్ని కీలక అంశాలను ప్రేక్షకులు వెండితెరమీద అనుభూతి చెందాలి. ఆ క్షణాల్లో వారి ఆనందాన్ని మేం చూడాలి`` అని అన్నారు. వీడియో సాంగ్ని హోల్డ్ చేయడం గురించి చెబుతూ ``చాలా సోల్ఫుల్ సాంగ్ ఇది. సల్మాన్ఖాన్ మీద తెరకెక్కించిన ఇంత గొప్ప పాటను ప్రేక్షకులకు రుచి చూపకుండా ఆపడం మాక్కూడా బాధగానే ఉంది. కానీ కొన్నిసార్లు తప్పదు. ఎందుకంటే, వెండితెర మీద ఈ పాటను చూసినప్పుడు, మేం ఎందుకలా చేయాల్సి వచ్చిందో ప్రేక్షకులకు తప్పకుండా అర్థమవుతుంది. ఆడియన్స్కి ఆ ఎగ్జయిట్మెంట్ అందించడానికే ప్రస్తుతం మేం ఈ పని చేస్తున్నాం`` అని అన్నారు. సల్మాన్ఖాన్, కత్రినా కైఫ్ నటించిన సినిమా టైగర్ 3. టైగర్, జోయా పాత్రల్లో త్రీక్వెల్లో అలరించడానికి రెడీ అవుతున్నారు ఈ జంట. యష్రాజ్ఫిల్మ్స్ స్పై యూనివర్స్లో సినిమాటిక్ టైమ్లైన్లో విడుదలవుతున్న ఐదో సినిమా ఇది. ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్ సినిమాలు బ్లాక్ బస్టర్ అయిన సంగతి తెలిసిందే.



# రెండువారాల్లో ఇంత మార్పా ?

సారా ఆలీఖాన్.. అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ని దక్కించుకున్న క్రేజీ హీరోయిన్. సారా ఈ మధ్య ఓ భిన్నమైన ఫోటోను తన ఇన్స్టాగ్రామ్లో పోస్ట్ చేసింది. ఆ ఫోటో తనదే. యోగా మ్యాట్ పై కూర్చుని బెల్లీ ఫ్యాట్ ని చూపిస్తూ తాను దిగిన ఫోటో అది. ఆ ఫోటోని షేర్ చేసి, 'నిజంగా ఈ విషయంలో నేను చాలా ఇబ్బంది పడుతున్నాను. రీసెంట్ ఈవెంట్స్లో నా శరీర బరువు నన్ను చాలా ఇబ్బందులకు గురిచేసింది. ముఖ్యంగా నా బెల్లీ ఫ్యాట్. అది నాకు పెద్ద మైనస్. అందుకే దానిపై యుద్ధం ప్రకటించా' అంటూ వెంటనే మరో ఫోటో షేర్ చేసింది. తను బెల్లీ ఫ్యాట్ ని కరిగించి స్లిమ్ అయిన ఫోటో అది. రెండు వారాల్లో ఇంత మార్పా? అంటూ నెటిజన్స్ ఆ ఫోటోలు చూసి షాక్కి గురవుతున్నారు. ఏది ఏమైనా సారా నేటి యువతరంలో గొప్ప స్ఫూర్తినే నింపింది.

# రౌద్ర రూపాయనమః 'హల్లో మీమ్స్ వాలా' లిరికల్

విభిన్నమైన టైటిల్ తో ఆకట్టుకుని...వినసొంపైన పాటలతో ఇటు ఇండస్ట్రీలో అటు ప్రేక్షకుల్లో అంచనాలు రేకెత్తిస్తోన్న చిత్రం 'రౌద్ర రూపాయనమః'. 'బాహుబలి' ప్రభాకర్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం రావుల రమేష్ క్రియేషన్స్ పతాకంపై పాలిక్ దర్శకత్వంలో రావుల రమేష్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోన్న ఈ చిత్రం నుండి పబ్ సాంగ్ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ లాంచ్ చేశారు. 'హల్లో హల్లో మీమ్స్ వాలా...ఫుల్ గా ఫోకస్ ఆన్ మీ రో...హల్లో హల్లో ట్రోల్స్ వాలా మేక్ మి మేక్ మి ఫేమస్ రో' అంటూ సాగే ఈ పబ్ సాంగ్ ను సురేష్ గంగుల రచించగా జాన్ భూషణ్ స్వరపరిచారు. మ్యాంగో మ్యూజిక్ ద్వారా ఈ చిత్రం ఆడియో మార్కెట్ లోకి విడుదలైంది. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ...`` టైటిల్ చాలా పవర్ ఫుల్ గా ఉంది. పాటలు కూడా చూశాము.. యువతను ఉర్రూతలూగించే విధంగా ఉన్నాయి. ఈ చిత్రం విజయం సాధించి యూనిట్ అందరికీ మంచి పేరు తీసుకరావాలని కోరుకుంటున్నా`` అన్నారు. బిఆర్ యస్ పార్టీ స్టేట్ యూత్ లీడర్ ఎస్.శివ ప్రకాష్ మాట్లాడుతూ `` రౌద్ర రూపాయ నమః' టైటిల్ బాగుంది. అలాగే ఈ రోజు తలసాని శ్రీనివాస యాదవ్ గారి చేతుల మీదుగా లాంచ్ అయిన పబ్ సాంగ్ చాలా ఎనర్జిటిక్ ప్రజంట్ ట్రెండ్ కి తగ్గట్టుగా ఉంది. ఈ సినిమా డైరక్టర్ పాలిక్ గారికి, నిర్మాత రావుల రమేష్ గారికి టీమ్ అందరికీ నా బెస్ట్ విషెస్ `` అన్నారు. నిర్మాత రావుల రమేష్ మాట్లాడుతూ...``తలసాని గారి చేతుల మీదుగా మా చిత్రంలోని పంబ్ సాంగ్ లాంచ్ కావడం ఎంతో ఆనందంగా ఉంది. ఇప్పటికే విడుదలైన రెండు పాటలకు మంచి స్పందన వస్తోంది. దర్శకుడు చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. త్వరలో సినిమాను గ్రాండ్ గా రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం`` అన్నారు. నటుడు వెంకట్ మాట్లాడుతూ...``మా చిత్రంలోని మూడో సాంగ్ తలసాని గారి చేతుల మీదుగా లాంచ్ కావడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ చిత్రంలో నటించే అవకాశం కల్పించిన దర్శక నిర్మాతలకు నా ధన్యవాదాలు`` అన్నారు. దర్శకుడు పాలిక్ మాట్లాడుతూ...`` మా చిత్రంలోని పబ్ సాంగ్ లాంచ్ చేసి చిత్ర యూనిట్ ని బ్లెస్ చేసిన తలసాని శ్రీనివాస యాదవ్ గారికి ధన్యవాదాలు. ఇప్పటికే విడుదలైన పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఒక డిఫరెంట్ కాన్సెప్ట్ తో ఈ పాట రాయించి పిక్చరైజ్ చేశాము. క్రేజీ లిరిక్స్ తో పాటు ట్రెండీ మ్యూజిక్ తో ఈ పాట ఉంటుంది. సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కావొచ్చాయి. త్వరలో విడుదుల తేదీ ప్రకటిస్తాం`` అన్నారు. మోహన సిద్ధిఖి మాట్లాడుతూ...``ఈ చిత్రంలోని పాటలన్నీ ఎంతో వినసొంపుగా ఉన్నాయి. ఈ చిత్రంలో నటించే అవకాశం కల్పించిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు`` అన్నారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com